# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

## ఎప్పుడు స్విచ్ ఆన్ చేసినా మోటర్ నడుస్తది

- వ్యవసాయానికి 24 గంటలు కరెంటు ఉంటున్నది
- సలేంద్ర గట్టయ్య, రైతు, పాలకుర్తి

పాలకుర్తి, నవంబర్ 21: తెలంగాణ రాక ముందు కరెంట్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలిసేది కాదు. ఇప్పుడు కరెంట్ 24 గంటలు వస్తున్నది. ఎప్పుడు మోటర్ ఆన్ చేసినా నడుస్తాంది. దీంతో నాకున్న నాలుగు ఎకరాల్లో రెండు పంటలకు నీరందుతున్నది. రాష్ట్రాన్ని సాధించిన సీఎం కేసీఆర్ సార్ రైతుల కష్టాలు తీర్చిండు. రాష్ట్రం రాకముందు పొలాల వద్ద రాత్రి పూట కరెంట్ కోసం పడిగాపులు పడే పరిస్థితి ఉండేది. ఇప్పుడా పరిస్థితి లేదు. మోటర్ల వద్ద ఎవరు స్విచ్ ఆన్ చేసి వస్తే నడుస్తూనే ఉంటయి. అప్పుడు త్రీ ఫేజుకు అర్ధరాత్రి పూట విద్యుత్ సరఫరా చేసేవారు. ఇప్పుడు రోజంతా కరెంటు ఇస్తున్నరు. మూడు గంటల కరెంట్ చాలదు. 10 హెచ్‌పీ మోటర్‌ను పెడితే రెండు గంటల్లోనే బావిలోని నీరంతా అయిపోతది. ఇప్పుడు నాకున్న 5హెచ్‌పీ మోటర్‌తోనే నీరు పారిస్తున్నం. కాంగ్రెస్ నాయకులకు వ్యవసాయంపై అవగాహన లేదు. నోటి కొచ్చినట్లు మాట్లాడుతున్నరు. రేవంత్‌రెడ్డి రైతులను మోసం చేస్తున్నడు. వాళ్లకు ఓట్లేస్తే కరెంటు కష్టాలు కొనితెచ్చుకున్నట్లే. మేమంతా కేసీఆర్ సార్‌కు మద్దతిస్తున్నం.



పాలకుర్తిలోని తన పొలం వద్ద మోటర్‌తో నీళ్లు పెడుతున్న రైతు సలేంద్ర గట్టయ్య

## 'ధరణి' తీసేస్తే భూములు దొంగపాలైతయ్..



దేవరుప్పుల, నవంబర్ 21 : తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ శాఖలో ఏర్పాటు చేసిన 'ధరణి'తో పట్టేదార్ల పేరున భూములు రికార్డయినయి. పట్టేదారు వేలి ముద్ర పెడితేతెనే మారుతయ్. కాంగ్రెస్ వాళ్లు దీన్ని తీసేస్తే పైసలున్నోడి పేర భూములు పట్టా అయితయ్. పటేల్ పట్వారి వ్యవస్థల ఉన్నట్లు ఉంటది. ధరణి పుణ్యమాని భూముల ధరలు పెరిగినయ్. రైతులు హాయిగా నిద్రపోతుండ్రు. అది తీసేస్తే తహసీల్ ఆఫీసులన్నీ పైరవీకారులతో నిండుతయ్.వారి మాటే చెల్లుబాటైతది. ధరణి మీద కాంగ్రెసోళ్లు తలోమాట మాట్లాడుతున్నరు. కాస్తుదారు పేరు చేరుస్తరట, కౌలుదారు చట్టం తెస్తరట. ఇవన్నీ రైతులకు నష్టం చేసేవే. 60 ఏళ్లు పాలించి, రైతును ఉద్ధరించింది ఏంలేదు. సీఎం కేసీఆర్ సార్ మంచి పని చేస్తే కాంగ్రెస్ వాళ్లు ఓరుస్తలేరు. ధరణి తోని అమ్మకం, కొనడం క్షణాల్లో ఎలాంటి లంచాలు లేకుండా పూర్తయితుంది. వెంటనే మ్యూటేషన్ అవుతుంది. ఇంతకన్న ఎం సౌలత్ కావలె. గ్రామాలల్ల 90 శాతం భూములు ఎవరివి వారి పేర పట్టాలై అనుభవిస్తున్నరు. ధరణిని ముట్టుకుంటె రైతులు కన్నెర్ర చేయక తప్పదు

– దొడ్డి భిక్షపతి(దొడ్డి కొమురయ్య వారసుడు), కడవెండి

## అభివృద్ధిని ఓర్వలేకే కాంగ్రెస్ మాయమాటలు



చిల్పూరు, నవంబర్ 21 : ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత వ్యవసాయాన్ని పండుగలా మార్చిన సీఎం కేసీఆర్ రైతును రాజు చేశాడు. వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల విద్యుత్ ఇస్తుండడంతో ఏటా రెండు పంటలు సమృద్ధిగా పండుతున్నాయి. ఎస్సారెస్పీ, కాళ్వేరం ప్రాజెక్టుల ద్వారా పంటలకు సాగునీరందిస్తుండడంతో కరువు లేదు. దీంతో ఒకప్పుడు తొండలు గుడ్లు పెట్టిన భూములు నేడు పచ్చగా మారాయి. తెలంగాణను అన్నపూర్ణగా మార్చిన బీఆర్ఎస్ పాలనను చూసి కాంగ్రెస్, బీజేపీ ఓర్వడం లేదు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మూడు గంటలు కరెంట్ ఇస్తామంటున్నరు. రైతులు మాత్రం బీఆర్ఎస్ వైపే ఉన్నారు. సీఎంగా కేసీఆర్ సార్‌ను మళ్లీ ఎన్నుకుంటరు.

–పోలెపల్లి రంజిత్‌రెడ్డి, రైతు, మల్కాపూర్

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ సమస్యలు తప్పవు..



నర్మెట, నవంబర్ 21: కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పిన మాటలు నమ్మి ఓట్లేస్తే రైతులకు మళ్లీ కరెంట్ తిప్పలు తప్పవు. రాత్రి పూట పొలాలకు పోవాల్సిన పరిస్థితి వస్తుంది. మూడు గంటల కరెంటు చాలంటున్న రేవంత్‌రెడ్డికి రైతుల సమస్యలు తెలియవు. నాడు కాంగ్రెస్ పాలనలో కరెంట్ సరిగా రాక పొలాలు పండక, అప్పులపాలయ్యాం. కేసీఆర్ సార్ ముఖ్యమంత్రి అయ్యాక వ్యవసాయానికి ఉచితంగా 24 గంటలు కరెంట్ ఇస్తున్నరు. దీంతో పంటలు పండించుకుంటున్నం. ఇప్పుడేమో కాంగ్రెస్ నాయకులు మూడు గంటలు కరెంట్ చాలు అంటున్నరు. ఇట్లయితే పంటలు పండించలేం. 10 హెచ్‌పీ మోటర్లు కొనాలని చెప్తున్నరు. వాళ్ల మాటలు వింటే ఈపాటి వ్యవసాయం చేయలేం. కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఎప్పుడు, వస్తుందోనో తెలిసేది కాదు. పంటలు ఎండిపోయి, బోరుమోటర్లు కాలిపోయేవి. తెలంగాణ ప్రభుత్వంలోనే రైతులకు మేలు జరుగుతున్నది. అందుకే మేమంతా కేసీఆర్ సార్‌కు ఓటేస్తం.

–కల్యాణం మల్లేశం, రైతు, వెల్దండ

## సులువుగా భూముల రిజిస్ట్రేషన్..



జఫర్‌గఢ్, నవంబర్ 21 : మా నాన్నకు సాగరంలో వారసత్వంగా వచ్చిన భూమి పట్టా అయినది. నా పేరుమీద రెండు ఎకరాలు పట్టా చేసేందుకు తహసీల్దార్ కార్యాలయం వెళ్లి అధికారులను కలిసి విషయం చెప్పారు. వారసత్వ భూమి మార్పిడి ప్రకారం స్లాట్ బుక్ చేసుకుని కొద్దిపాటి రిజిస్ట్రేషన్ ఫీజును చెల్లించాం. ఒక్క రోజులోనే నా పేరున రెండెకరాలు రిజిస్ట్రేషన్ జరిగి పట్టాదారు పాస్ పుస్తకం మంజూరైంది. 24 గంటల్లోనే వారసత్వ భూమి మార్పిడి జరగడం నాకు సంతోషంగా ఉంది. సీఎం కేసీఆర్ ధరణిని పోర్టల్‌తో వ్యవసాయ భూముల పట్టాలను సులభతరంగా చేయించినందుకు ధన్యవాదాలు. కాంగ్రెస్ నాయకులు అవగాహన లేకుండా ధరణిని ఎత్తేస్తామని మూర్ఖంగా మాట్లాడుతున్నరు. ఇదే జరిగితే దళారుల పెత్తనం పెరుగుతది. దీనిని రైతులు ఎట్టి పరిస్థితిలో ఒప్పుకోరు.

–లోనె సాయిచంద్ర, సాగరం, జఫర్‌గఢ్ మండలం

## 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటే రైతులకు ఇబ్బందులే..



పాలకుర్తి రూరల్, నవంబర్ 21: 10 హెచ్‌పీ మోటర్లతో బోర్లలో నీళ్లన్నీ ఒక్కసారిగా అయిపోతయి. మోటార్లు కాలి పోతయి. ఇప్పుడైతే మేము 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లు వాడుతున్నం. వీటిలో బావిలో, బోర్లలో ఊట నెమ్మదిగా వస్తూ మోటర్లు నడుస్తున్నయి. 10 హెచ్‌పీ మోటర్లతో విద్యుత్ వినియోగం పెరిగి ట్రాన్స్‌ఫార్మర్లు, వైర్లు కాలిపోతయి. కాంగ్రెస్ నాయకులు చెప్పినట్లు మూడు గంటల కరెంట్ వ్యవసాయానికి సరిపోదు. 10 హెచ్‌పీ మోటర్లకు సరిపోతాదేమో గానీ అవి కాలిపోతయి. స్టార్టర్లు నడవవు. పంటలు పండవు. 24 గంటల కరెంట్‌తోనే పంటలు పడుతున్నాయి. బోర్లు, బావుల్లో నీళ్లు సమృద్ధిగా ఉంటున్నాయి. 10 హెచ్‌పీ మోటార్లు పెట్టి మూడు గంటల కరెంట్ ఇస్తే మూడు మడులు కూడా పారవు. వరి పంట ఎక్కడికక్కడ ఎండిపోతుంది. కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుంది. రైతులకు కరెంట్ కష్టాలు మొదలవుతాయి. కాంగ్రెస్ నాయకుడు రేవంత్ రెడ్డి వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలనడం చాలా పొరపాటు. పట్నంలా ఉండే ఆయనకు పల్లెటూరి వ్యవసాయం గురించి ఏం తెలుస్తది. రాజకీయాలు వేరు.. వ్యవసాయం వేరు. తెలుసుకుని మాట్లాడాలే. సీఎం కేసీఆర్ ఇస్తున్న 24 గంటల ఉచిత కరెంట్‌తో రైతులు చల్లగా బతుకుతున్నారు. చెరువుల నిండా నీళ్లు ఉన్నాయి. చేతి నిండా పని దొరుకుతాంది. మూడు పంటలు పండుతున్నాయి. గతంలో చాలీ చాలనీ కరెంట్‌తో బోర్లు మోటార్లు ట్రాన్స్‌ఫార్మర్లు కాలేది. రైతులు కరెంటోల్ల చుట్టూ తిరిగేది. ఇప్పుడ ఆ బాధ పోయింది. సీఎం కేసీఆర్ చల్లగా ఉండాలే. రేవంత్‌రెడ్డి రైతుల జోలికి వస్తే బాగుండదు. ఓటుతో గుణపాఠం చెబుతాం.

–మల్యాల కొమురయ్య రైతు, లక్ష్మీనారాయణపురం

## ఆఫీసుల చుట్టూ తిరుగుడు తప్పింది..



బచ్చన్నపేట, నవంబర్ 21 : భూములకు సంబంధించి తీసుకొచ్చిన ధరణి పోర్టల్ అన్నదాతలకు ఎంతో మేలు చేస్తున్నది. భూమి హక్కులు బదలాయించాలంటే సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకునే విధానాన్ని సీఎం కేసీఆర్ సార్ తీసుకొచ్చారు. దీంతో సులభంగా రిజిస్ట్రేషన్ అయితున్నవి. గతంలో భూముల కొనుగోలు, విక్రయాలతో రైతులు నానా ఇబ్బందులుపడేవారు. ఏండ్ల కొద్ది ఆఫీసుల చుట్టూ తిరిగేది. నేడు అ ఇబ్బందులు లేకుండా కేసీఆర్ సార్ తొలగించిండు. రికార్డులతో తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తే చాలు.. నిముషాల్లో పని అయిపోతుంది. పట్టా మారి హక్కు పత్రం వెంటనే వస్తుంది. లంచాలు అసలే లేవు. ఇంత కన్నా ఎక్కువ రైతుకు ఏం కావాలె. ఇది ముమ్మాటికీ రైతు సర్కార్. కేసీఆర్ వెంటే ఉంటం.. కారుగుర్తుకే ఓటేస్తాం.

–బంటు విద్యాసాగర్, రైతు, ఆలీంపూర్

## 10 హెచ్‌పీ మోటర్లు వద్దు..



రఘునాథపల్లి, నవంబర్ 21: మనకు ఇప్పుడు 5 హెచ్‌పీ మోటర్లు సరిపోతయి. 24 గంటల కరెంటు వస్తున్నందున పంటలకు నీరందించాలంటే ఇవి చాలు. 10 హెచ్‌పీ మోటర్లు ఏర్పాటు చేస్తే బావుల్లోని నీళ్లు రెండు గంటల్లో ఖాళీ అయితయి. వీటిని బిగించాలంటే రూ.70 వేల నుంచి రూ.లక్ష ఖర్చవుతుంది. ఇంత మొత్తాన్ని రైతులు భరించలేరు. సీఎం కేసీఆర్ కృషితో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నరు. రైతులు ఇప్పుడిప్పుడే కొంత ఆర్థికంగా బాగుపడుతున్నరు. ఇలాంటి స్థితిలో కాంగ్రెస్ నాయకులు రైతులను మాయమాటలతో మోసం చేస్తున్నరు. వారిని మేము నమ్మం. బీఆర్ఎస్‌కే ఓట్లు వేస్తం.

–మేకల అజయ్, రైతు, కోమల్ల

## కర్షకుల జీవితాలతో కాంగ్రెస్ నేతల చెలగాటం..



స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 20 : నాకు 5.5 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. రెవెన్యూ శాఖలో వీఆర్వో వ్యవస్థ ఉన్నప్పుడు వీఆర్వోలు పైసల కోసం ఒకరి సర్వే నంబరులో ఉన్న భూమిని మరొకరికి రాసేవారు. దీంతో రైతులు తమ భూమికోసం పంచాయతీలు పెట్టుకుని గొడవపడేవారు. ఘర్షణలు పెరిగి దాడులు కూడా జరిగేవి. ఒకరిపై మరొకరు కేసులు పెట్టుకుని కోర్టు చుట్టూ తిరిగేవారు. రెవెన్యూ శాఖలో దళారీలను నియంత్రించి, లంచాలు లేకుండా చేయాలని సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ తీసుకవచ్చారు. దీంతో రైతులు వేలిముద్ర వేస్తేనే తన భూమి ఇంకొకరికి మారుతుంది. కాబట్టి ఒకరి భూములను మరొకరు అక్రమంగా నమోదు చేసుకునే అవకాశం లేదు. రైతులు పంటలు పండించుకుంటూ సం తోషంగా, ఎలాంటి గొడవలు లేకుండా జీవిస్తున్నారు. కానీ కాంగ్రెస్ నాయకులు మాత్రం ధరణి పోర్టల్‌ను తీసేస్తామని ప్రచారం చేస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పచ్చని పొలాల్లో సంతోషంగా ఉంటున్న రైతుల జీవితాల్లో చిచ్చు పెట్టాలని కాంగ్రెస్ చూస్తున్నది. దీనిని రైతులంతా తిప్పికొడుతారు.

–గట్టు సుదర్శన్, రైతు, స్టేషన్ ఘన్‌పూర్